# అడల్ట్స్ ఓన్లీ కథ




# ఇది శృంగారమోయ్

**వసుంధర**

**శృంగార కథల పోటీలో వెయ్యి రూపాయల బహుమతి అందుకున్న రచన**

రాత్రి పదింటికి బెడ్రూంలోకి వచ్చి తలుపు మూసిన రూప- పట్టుచీర లోంచి పల్చటి నైటీలోకి మారుతూంటే నా ఊపిరికి ఏసీ రూం వెచ్చబడింది. ఆమె మంచానికి దగ్గరగా వచ్చి నన్ను కాస్త పక్కకు జరగమని తనూ నా పక్కనే పడుకుంటే అనాలోచితంగా నా అరచేయి ఆమె నడుముని తాకి దగ్గరకు లాక్కునే ప్రయత్నం చేసింది. రూప మృదువుగా నా చేతిని తొలగించి, ''రాణి ఎవరూ?'' అంటే- ఆమె గొంతు ఏసీ కంటే చల్లగా అనిపించింది.



నేనా ప్రశ్నకు సిద్ధపడే ఉన్నానేమో ''ఏ రాణి?'' అన్నాను కుతూహలం నటిస్తూ.

''ఎంతమంది రాణులు తెలుసు మీకు?'' అడిగింది రూప.

''ఓహో-నువ్వడిగేది నాకు తెలిసిన రాణీ గురించా? నేనింకా నీకు తెలిసిన రాణి అనుకున్నాను''

''హమ్మయ్య-రాణి మీకు తెలుసని ఒప్పుకున్నారు. ఇక ఆమె ఎవరో చెప్పండి'' అంది రూప.

''నీకు తెలియదా- నా రాణివి నువ్వేనని?'' మళ్ళీ నవ్వాను.

''నవ్వకండి. నా పేరు రాణి కాదు'' గంభీరంగా అంది రూప.

''నాకు రాణి- పేరు కాదు హోదా. నువ్వే నా రాణివి'' నొక్కించాను.

రూప ముఖంలో రవంత సంతోషం కనపడి- అతిత్వరగా అనుమానం, అపనమ్మకంగా రూపాంతరం చెందింది.

''మీకు ఢిల్లీలో ఇంకెవరో రాణి తెలుసు'' అందామె.

ఆమె అలా అనడానికి కారణం హేల. హేల భర్త సందీప్ ఏ పార్టీకెళ్ళినా పరాయి ఆడవాళ్ళ మీద చెయ్యి వేస్తూంటాడు. వాళ్ళూరుకుంటే రెచ్చిపోతాడు. అభ్యంతరం చెబితే

సారీ చెప్పి తప్పుకుంటాడు. భార్య హేల కూడా అతడినా విషయంలో తప్పు పట్టదు. అతడంటే ఆకర్షితులై- రెచ్చగొట్టేన ఆడవాళ్ళతోనే అతడలా ప్రవర్తిస్తాడంటుంది. ఒక్క ఆడది గట్టిగా తిడితే చాలు- భర్తలో మార్పొస్తుందంటుంది. మధ్యతరగతికి పైన ఉన్న మా పార్టీల్లో అలాంటి చిన్న చిన్న విలువలకు ప్రాధాన్యం లేకపోవడం వల్ల- ఇంతవరకూ సందీప్‌ని కాస్త దూకుడుగా మందలించిన ఆడవాళ్ళు ఎదురుకాలేదు.

ఆ సాయంత్రం జగదీష్ ఇంట్లో పార్టీకి వెళ్ళాం నేనూ, రూపా. పార్టీకొచ్చిన సందీప్ కన్ను రూప మీద పడ్డట్లుంది- సందుచూసి భుజం మీద చెయ్యేసాడు. ఆమె రియాక్టయేలోగానే చొరవ పెంచాడు. మామూలుగా అయితే రూప అతణ్ణి మందలించి ఊరుకునేదేమో! అతడూ సారీ చెప్పి తప్పించుకునేవాడేమో! దురదృష్టం కొద్దీ అక్కడికి దగ్గర్లోనే ఉన్న హేల జరిగింది చూడడమూ, ఆమె చూసిన విషయం రూప గమనించమూ జరిగింది. అంతే- రూప సందీప్ చెయ్యి తోసేసి- ''ఇడియట్'' అంది కాస్త గట్టిగానే. సందీప్‌కి అలాంటివీ కొత్తకాదేమో- దులిపేసుకోబోయాడు. కానీ హేల ఊరుకుంటుందా? రూపను పక్కకు తీసుకెళ్ళి, ''చిన్న పొరపాటుకు అంత మాటనడం తప్పు. నువ్వు సందీప్‌కి సారీ చెప్పు'' అంది. సందీప్ చేసింది చిన్న పొరపాటు కాదని రూప నొక్కించింది. ఇద్దరూ కాసేపు వాదించుకున్నాక, ''మీద చెయ్యి పడితే అది పొరపాటని నమ్మాలి. ఐనా సందీప్ మీవారిలా రాణిని తీసుకెళ్ళి ఢిల్లీ హోటల్లో కులకలేదుగా'' అంది.

అంతే- రూప నోటికి తాళం పడింది.

రూపకు మూడ్ పాడవడంతో- ఎనిమిది దాటేసరికల్లా పార్టీనుండి బయటపడ్డాం. దార్లో కార్లో రూప పార్టీలో జరిగింది చెప్పింది. అందులో రాణి ప్రస్తావన వచ్చినా- రాణి ఎవరని మాత్రం అడగలేదు.

నేను మాత్రం ముందు జాగ్రత్తకోసం, ''మొగుణ్ణి కొట్టి మొగసాలకెక్కడమంటే ఇదే. తన మొగుడు చేసిన తప్పు కప్పిపుచ్చుకుందుకు- నామీద అభాండం వేసి నీ నోరు మూయించిందన్నమాట! అమ్మో- ఆ హేల సామాన్యురాలు కాదు'' అన్నాను. అప్పుడు రూప మాట్లాడకపోతే అది తుపాను ముందరి ప్రశాంతత అనుకోలేకపోయాను.

ఇల్లు చేరిన పది నిముషాలకి నాకు ఢిల్లీ నుంచి ఫోను. చేసింది పట్వర్ధన్. నా గొంతు వినగానే, ''రాణి విల్ బి ఇన్ ఢిల్లీ ఫర్ యువర్ నెక్స్ట్ విజిట్'' అన్నాడు.

నాకు తెలుసు. ఈ సమయంలో నాకే ఫోనొచ్చినా పారలెల్ కనెక్షన్లో రూప కూడా వింటుందని. హేల చెప్పిన పేరే పట్వర్ధన్ కూడా చెబితే- రూప అనుమానం పెనుభూత మౌతుందని నాకు తెలుసు.

ఫోన్ కట్ చేసాను. నేనూహించినట్లే రూప ఫోన్ పెట్టేసిన శబ్దం రిసీవర్లో వినిపించింది.

ప్రమాదం ముంచుకొస్తోందని తెలిసి బుర్రకు పని చెబితే అది చురుగ్గానే పని చేసింది. వెంటనే నేను బెడ్రూంలోకెళ్ళి సెల్‌లో ఓ ట్రావెల్ ఏజెన్సీకి ఫోన్ చేసి కొన్ని ఇన్‌స్ట్రక్షన్సిచ్చాను.

అనుకున్నట్లే రూప పదింటికి బెడ్రూంలో కొచ్చి ఢిల్లీలో రాణి గురించి అడిగింది.

''రాణి అంటే ఇల్లాలు. అది మా ఫ్రెండ్స్ మధ్య కోడ్‌వర్డ్. వచ్చేవారం నాకు ఢిల్లీ ట్రిప్ ఉంది కదా! అప్పుడు నిన్ను తీసుకొస్తానని చెప్పాను. దాని గురించే ఇందాకా నా ఫ్రెండ్ పట్వర్ధన్ ఎంక్వైర్ చేసాడు కూడా. మనిద్దరికీ ఫ్లైట్లో టికెట్లు బుక్ చెయ్యమని ట్రావెల్ ఏజెన్సీకి చెప్పాను. ఈవేళో రేపో వాళ్ళు టికెట్లు కన్ఫర్మ్ చేయాలి. ఈ విషయం చివరిక్షణం దాకా నీకు చెప్పకుండా సస్పెన్సులో ఉంచాలనుకున్నాను. కానీ ఆ హేల అంతా పాడు చేసింది'' అన్నాను నిట్టూర్పుతూ.

అంతలో సెల్ మ్రోగింది. ఫోన్ ట్రావెల్ ఏజన్సీ నుంచి.

''చిన్న పొరపాటు జరిగింది సర్! నాలుగు రోజుల క్రితం మీ నుంచి వచ్చిన రిక్వెస్టు మా బాయ్ మిస్‌ప్లేస్ చేసాడు. ఐనా మీరు ఇంపార్టెంట్ కస్టమర్ కాబట్టే నాకు మీ రిక్వెస్ట్ గుర్తుంది. వచ్చే గురువారానికి మీకూ, మేడమ్‌కీ ఢిల్లీకి టెంటెటివ్‌గా ఇండియన్ ఎయిర్‌లైన్సులో టికెట్లు బుక్ చేసాను. వివరాలు చెబుతాను. ఓకే అయితే చెప్పండి''

ఓరకంట రూపను చూసాను. ఆ సందేశాన్ని రూప కూడా వింది. నా రిక్వెస్ట్ నాలుగు రోజుల క్రితందని విన్నప్పుడు ఆమె ముఖం వికసించడం గమనించేక ధైర్యంగా ఆమెవంక



## స్పెషల్ గెటప్

ప్రతి తారకీ తాము కోరుకున్న విలక్షణమైన పాత్ర లభిస్తే వారి ఆనందానికి అంతే ఉండదు. అందాలభామ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న చిరంజీవి తాజా చిత్రం 'స్టాలిన్' గురించే అంతా చర్చించుకుంటున్నారు. ఈ చిత్రం క్లైమాక్స్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్ విలన్‌గా నటిస్తున్నారు. ఇదేం విశేషం అంటున్నారా! ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్ 80ఏళ్ల వృద్ధునిగా కన్పించనున్నారు.

చూసాను. ఆ చూపుల్లోని ప్రసన్నత కనిపెట్టి, ''ఓకే'' అన్నాను. సెల్ ఆఫ్ చేసి మళ్ళీ ఆమె నడుం మీద చెయ్యివేసే ధైర్యాన్ని కూడగట్టుకుంటున్నాను. అంతలో ఆమె చేయి నా నడుం మీద పడింది.

★ ★ ★

అది ఢిల్లీలో హోటల్ 'ప్రేమనగర్'.. నేను, రూప విశాలమైన హోటల్‌రూంలో సోఫాలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూంటే తలుపు తట్టిన చప్పుడైంది. ''కమిన్'' అన్నాను.

## బ్రేక్

**ప్రతి చిత్రం తమకి బ్రేక్‌నివ్వాలని భావిస్తారు తారలంతా. అయితే అన్ని చిత్రాలు అలాంటి అవకాశాన్ని ఇవ్వవు. మంజుల తనయ శ్రీదేవి హీరోయిన్‌గా తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ అల్లుడు ధనుష్ హీరోగా నటించిన 'ప్రేమించాను నిన్నే.' చిత్రం యావరేజ్ టాక్ రావడంతో శ్రీదేవి ఊపిరి పీల్చుకుంది. తన నటనకి గుర్తింపు రావడంతో ముమ్ముందు మరిన్ని అవకాశాలు వస్తాయని ఆమె భావిస్తోంది.**



తలుపు తోసుకుని లోపలకొచ్చిన మేనేజర్ ఝా, ''ఎక్స్‌క్యూజ్‌మీ'' అంటూ మమ్మల్ని సమీపించి విష్ చేసాడు. ''ఎస్ ప్లీజ్'' అన్నాను ప్రశ్నార్థకంగా అతణ్ణి చూస్తూ.

''రెండేళ్ళలో మా హోటల్‌కి ఇది మీ మూడో విజిట్. మేడమ్‌తో వస్తానన్న మాట ఇప్పటికి నిలబెట్టుకున్నారు. మా 'రతీమన్మథ్' సెక్షన్‌లో మీకో సూట్ రిజర్వ్ చేసాం'' అన్నాడు ఝా హిందీలో.

ఓరకంట రూపను చూసాను. ఆమెకు హిందీ చక్కగా అర్థమౌతుందని నాకు తెలుసు.

''నాకేం అభ్యంతరం లేదు. కానీ మేడమ్ కన్సర్వేటివ్. కన్విన్స్ చెయ్యడానికి చురుకైన అమ్మాయిని పంపిస్తే బాగుంటుంది'' అన్నాను.

ఝా సలాం చేసి వెళ్ళిపోయాక ఇదంతా ఏమిటన్నట్లు నావంక చూసింది రూప. నేను నవ్వి, ''ఈ హోటల్లో దంపతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విభాగం 'రతీమన్మథ్'. అక్కడి వాతావరణం స్వర్గంలా ఉండి ఏ వయసు దంపతులనైనా రతీమన్మథుల్ని చేస్తుంది'' అన్నాను.

''దంపతులు అంటే జంట అనే కదూ మీ ఉద్దేశ్యం?''

''నా ఉద్దేశ్యంతో పనేముంది? ఈ హోటల్ ఉద్దేశ్యం ముఖ్యం. ఇదేం అల్లాటప్పా హోటలు కాదు. 'లవ్‌సిటీ' అనే ఇంటర్నేషనల్ గ్రూప్ ఆఫ్ హోటల్సులో ఇండియా విభాగం. విదేశాల్లో విడాకులెక్కువ కదా! దంపతుల మధ్య అవగాహననూ, సాన్నిహిత్యాన్నీ పెంచేందుకు 'క్యుపిడ్స్ కార్నర్' సెక్షన్ ఓపెన్ చేస్తే అది అద్భుత ఫలితాలనిచ్చిందిట. అదే ఇండియాలో 'రతీమన్మథ్' అయింది''

''దంపతులమంటూ జంటలు రావచ్చు కదా అంటున్నాను'' నొక్కింది రూప.

''చెప్పానుగా ఇది ఇంటర్నేషనల్ గ్రూప్ అని. 'లవ్‌సిటీ'కి గ్లోబల్‌నెట్‌వర్క్ ఉంది. ఫుల్ డిటెయిల్స్ ఇచ్చిన కస్టమర్‌కే ఇక్కడ ప్రవేశం. ఆ డిటెయిల్సుని తమ నెట్‌వర్క్‌తో వెరిఫై చేస్తారు. ఇల్లీగల్ ట్రాఫిక్‌కిక్కడ అవకాశమే లేదు'' అన్నాను.

''ఔనూ- మరి ఒక్కరూ వచ్చినప్పుడు మీరిందులో దిగడమెందుకూ?'' అడిగింది రూప.

''నేను చెప్పిందాన్ని బట్టి ఈపాటికంతా అర్థమైందనుకున్నాను. ఇతర హోటళ్ళలో ఒంటరి మనుషుల బలహీనతల్ని రెచ్చగొట్టడానికి- అందమైన కాల్‌గర్ల్స్‌నీ, కాల్‌బాయ్స్‌నీ అరేంజ్ చేసి- పట్టుబడరని గ్యారంటీ కూడా ఇస్తున్నారు. 'ప్రేమ్‌నగర్'లో అయితే అవివాహిత యువతీయువకులకు కలిసుండేలా రూమివ్వరు. వాళ్ళకిక్కడ తప్పు చేసే అవకాశమే లేదు. పవిత్రంగా ఉండాలనుకునేవారూ, జంటగా సుఖించాలనుకునే దంపతులకూ మాత్రమే ఇక్కడ ప్రవేశం. నేనిక్కడికి అప్పట్లో ఒంటిగానూ, ఇప్పుడు జంటగానూ ఎందుకొచ్చానో అర్థమైందా?'' అన్నాను.

ఆమెకు అర్థమైందని గ్రహించాను. అప్పుడే కళ్ళలో చోటు చేసుకుంటున్న సిగ్గు చూసి! స్త్రీలకే పరిమితమైన అపురూపమైన భావప్రకటన సిగ్గు. నేనామెను అబ్బురంగా చూస్తూంటే మళ్ళీ తలుపు చప్పుడు. ''కమిన్'' అనగానే తలుపు తోసుకుని వచ్చిందో నాజూకైన యువతి.

''నా పేరు ప్రియ. మేడమ్‌తో కాసేపు ప్రైవేటుగా మాట్లాడాలి'' అందామె మమ్మల్ని సమీపించి. ఇద్దరూ పక్కకు వెళ్ళారు. ప్రియ ఆమెతో ఏం మాట్లాడుతుందో నాకు తెలుసు.

ప్రియ వివాహిత. ఇద్దరు పిల్లల తల్లి. భర్త పెద్ద కంపెనీలో ఎగ్జిక్యూటివ్. వాళ్ళకు మనస్పర్థలొచ్చి చివికి చివికి గాలివానై- విడాకులకు సిద్ధపడి-ఎవరో చెప్పగా విని 'రతీమన్మథ్'కు వచ్చారు. ఒక్కరోజనుకున్న వారు తనివి తీరక పదిరోజులుండిపోయారు. జీవితంలో విడాకుల ప్రసక్తి తేమని శపథం చేసారు. కృతజ్ఞతగా ప్రియ అక్కడ ఐదేళ్ళు పిఆర్‌వోగా పనిచేయడానికి కంట్రాక్టు రాసింది. ప్రియవంటి యువతులా హోటల్లో ఎనమండుగురున్నారు.

'అవర్ కస్టమర్స్ సెర్వ్ అజ్ టు మేక్ అవర్ సర్వీస్ బెటర్' అన్నది 'రతీమన్మథ్' స్లోగాన్.

ఇంకా ప్రియ 'రతీమన్మథ్'లో ఉన్న ఏర్పాట్లు, సదుపాయాలు గురించిన విశేషాలను చెప్పి రూపలో కూతూహలం పుట్టిస్తుంది.

ప్రియ మాట్లాడి వెళ్ళాక, ''మనం ఈ రాత్రే 'రతీమన్మథ్‌కు'కు మారదాం'' అంది రూప నాతో.

★ ★ ★

అది విశాలమైన గది. చల్లని గాలి. మల్లెల పరిమళం. గది గోడలకు మనోహరమైన పోస్టర్లు. ఓ గోడకానుకుని పెద్ద సోఫా. గది

మధ్యలో నీటిపరుపు. పరుపు పక్కన ఓ బల్ల. దాని మీద పాలు, పళ్ళు, ఫలహార భోజనం. అన్నీ అందంగా సర్ది ఉన్నాయి. వాటి పక్కనే ఓ రిమోట్. ఆ రిమోట్ ఆన్ చేయగానే ఎదురుగా గోడమీద ప్రకృతి దృశ్యం మాయమై వెండితెర. ఆ తెరపై రిమోట్ బటన్స్ గురించిన ఆడియో విజుయల్ వివరణ.

నేను, రూప వెళ్ళి సోఫాలో కూర్చుని- రిమోట్ బటన్సు నొక్కుతూ ఆడియో విజుయల్ షో చూడసాగాం.

తెరమీద ప్రేమికులకు ఎన్నో టిప్పు. గొప్ప గొప్ప ప్రేమికుల అలవాట్లు, బలహీనతలు, అందమైన ప్రేమజంటల ఫోటోలు. వాటిలో మా ఫోటో కూడా ఉంది.

''అంటే- మన ఫోటోని ఈ హోటలుకొచ్చిన ప్రతి జంటా చూస్తారు'' అంది రూప ఎక్సైడ్‌గా.

''ఇప్పుడు మనం ఎక్సైట్ అవాల్సింది దానికా?'' అన్నాను అదోలా.

రూప సిగ్గుపడి, ''సరే- ప్రేమ పాఠాలు చూద్దాం'' అంది.

ప్రేమపాఠాల్లో మొదటి ప్రకరణం- 'ప్రేమంటే వ్యామోహం కాదు'. అందులో వింతగా తోచే విశేషాలు చాలా ఉన్నాయి. పాతికేళ్ళు కాపురం చేసినా తమ భాగస్వామి మోచేతులమీద ఉన్న పుట్టుమచ్చల గురించి తెలియని దంపతులు నూరింటి అరవైకి పైగా ఉన్నారుట. దాంపత్యంలో అతి ముఖ్యమైనది శరీర బంధం. కాబట్టి- దంపతులు వ్యామోహానికి అతీతులై ఒకరి శరీరం గురించి ఒకరు క్షుణ్ణంగా తెలుసుకోవాలిట. ఐతే వ్యామోహానికి అతీతులు కావడమెలాగో మరో ప్రకరణంలో వివరించారు. ఆధ్యాత్మంతో ప్రారంభించి అనుభవమే సులభమార్గమని తేల్చారు. అనుభవానికి సంబంధించిన ప్రకరణం- 'ప్రేమ వ్యామోహం కాదు కానీ శృంగారమొక వ్యాయామం' అన్న సూక్తితో ప్రారంభమైంది.

వ్యాయామం చేయని, చేసిన స్త్రీ, పురుషుల శరీరాల ఫోటోలు కొన్ని చూపించాక, ''శరీరారోగ్యానికి వ్యాయామమెంత ముఖ్యమో, దాంపత్యపుటారోగ్యానికి శృంగారమంత ముఖ్యం. ఏ వ్యాయామానికైనా క్రమశిక్షణతో కూడిన నియమాలుంటాయి. శరీరం తీరునుబట్టే వ్యాయామ నియమాలు నిర్ణయించాలి. అలాగే జంట తీరునుబట్టే శృంగారనియమాలు. చాలామంది శృంగారం వ్యక్తిగతమనీ, అది నేర్పడానికి గురువు ప్రమేయం అవసరం లేదనీ అంటారు. అది కొంతవరకూ నిజమే ఐనా- ప్రైవసీ దెబ్బ తినకుండా శృంగార నియమాలను గురుముఖంగా నేర్వగల అవకాశాన్ని ఆధునిక సదుపాయాలు మనకిచ్చినప్పుడు వాటిని ఉపయోగించుకోకపోవడం పొరపాటు. అందుకే మేము ప్రపంచంలోని ఎన్నో ప్రేమజంటల్ని ఇంటర్వ్యూ చేసి- ఇరవై రెండు శృంగార నియమాలను రూపొందించి ఆడియో విజుయల్‌షోగా మీ ముందుంచుతున్నాం. మా షో చూస్తూ ఒక్కొక్కటిగా ఆ నియమాలను అనుసరించి మీకు అనువైన వాటిని గ్రహించండి'' అన్న సందేశం వినిపించింది.

ఆ వెంటనే ఆడియో విజుయల్ షో మొదలైంది.

నేను రూప వంక చూసాను. ఆమె నా వంక చూసింది. ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి.

అప్పుడు మేమిద్దరం డ్రిల్లు కాస్ స్టూడెంట్సులా ఉన్నాం.

★ ★ ★

''ఐ లవ్ యూ'' అంది రూప.

# కాకతాళీయం

**చాలామందికి ఇతర ప్రాంతాలు పర్యటించడం అంటే ఎంతో ఇష్టం. అందాలభామ ప్రీతీ జింతా ఎప్పుడూ ఎక్కడికో ఒకచోటికి తిరుగుతూ ఉంటుంది. ఒకోసారి ఆమె ఇతర ప్రాంతాలకు వెళ్లాలనుకున్నప్పుడు కాకతాళీయంగా అక్కడే షూటింగ్స్ ఉంటుంటాయి. ఇంకేం హేపీగా ఆ ప్రాంతాల్లో జరిగే షూటింగ్స్‌కి అటెండ్ అవుతుంటుందిట. ఈమెకి న్యూజీలాండ్, ఆస్ట్రేలియా వెళ్లడం అంటే ఎంతో ఇష్టంట. ఈమధ్య షూటింగ్స్‌లో అక్కడికి కూడా వెళ్లి వచ్చేసిందిట.**



''యు ఆర్ వండర్‌ఫుల్'' అన్నాను ఆమెను దగ్గరగా తీసుకుంటూ.

మేమిద్దరం 'రతీమన్మథ్'లో వారం రోజులు గడిపాం. చెప్పాలంటే మాకింకా తనివి తీరలేదు. కానీ నాకు బిజినెస్ కమిట్‌మెంట్స్ రూపకు డొమెస్టిక్ కమిట్‌మెంట్సు. వెనక్కు వెళ్ళక తప్పలేదు.

ఇంటికి వెళ్ళాక మొదటి రాత్రి- అది మా ఇంట్లో మా ఇద్దరికీ మళ్ళీ మొదటి రాత్రి అనిపించింది.

''మనిల్లో ఓ 'రతీమన్మథ్' అయిపోయింది'' అన్నాను సంతోషంగా.

''కాదు. 'రతీమన్మథ్' మనిద్దర్నీ రతీమన్మథులిగా మార్చేసింది'' అంది రూప.

ఔను. అక్కడి ప్రాక్టికల్ సెషన్సుని జీవితాంతం మర్చిపోగలమా?

''రూపా! మనకు పెళ్ళై మూడేళ్ళయింది. పెళ్ళి కాగానే మనమీ 'రతీమన్మథ్'కి వెళ్ళి ఉంటే ఎంత బాగుండేది? మూడు సంవత్సరాల అనుభూతిని మిస్సయ్యాం'' అన్నాడు బాధగా.

''నా బాధ అది కాదు. ఇంతకాలం నేను ప్రేమంటే శృంగారమనీ, శృంగారమంటే వ్యామోహమనీ అనుకున్నాను. ఇప్పుడు నా అపోహ తొలగి

పోయి దాంపత్య జీవితమంటే మధురానుభూతి కలుగుతోంది. భర్త అంటే తోడు, నీడ అనిపిస్తోంది. కానీ నాకులా అపోహాలో ఉన్నవారు చాలామంది ఉన్నారు. వాళ్ళందరికీ 'రతీమన్మథ్' అందుబాటులో ఉండదు కదా'' అంది రూప.

''నువ్వు చెప్పింది నిజం. సత్సంప్రదాయాల్ని మూఢాచారాల నుండి వేరు చేయడం కష్టమైన మనదేశంలో- సామాన్యుల సుఖ దాంపత్యానికి 'రతీమన్మథ్' కలిగించే అవగాహన అవసరం. రేపే ఆ హోటలు వాళ్ళకో ఉత్తరం రాస్తాను. ఈ తరహాలో ఓ జనతా సెక్షన్ ప్రారంభించమని'' అన్నాను.

''వాళ్ళ నెట్‌వర్క్‌లో మిమ్మల్ని చేర్చుకుంటే




అన్నాను.


''మీకింకా మత్తొదిలినట్లు లేదు. పేపరు చూడండి. మత్తొదిలిపోతుంది'' అంది రూప.

ఆమె అందించిన పేపరు చూస్తే నిజంగానే మత్తొదిలిపోయింది. 'రతీమన్మథ్'లో దంపతుల శృంగారవిన్యాసాలను వీడియోలో తీసి ఇంటర్నెట్లో ప్రదర్శిస్తున్నారుట. అందుకు సంబంధించిన ఓ వెబ్‌సైటు వివరాలు కూడా పేపర్లో ఉన్నాయి.

''ఇంటర్నేషనల్ గ్రూపన్నారు. గ్లోబల్ నెట్‌వర్కన్నారు. ఇంతా చేసి ఇదంతా ఇందుకా?

## తెలుగుదనం

**తెలుగు భాష తియ్యదనం గురించి తనకిప్పుడిప్పుడే అర్థం అవుతోందని అందాలభామ దీప అంటోంది. మాయజాలం తర్వాత మంచి అవకాశాలు వస్తున్నాయని చెబుతున్న దీప తెలుగు భాషపై తనకున్న మమకారంతో తెలుగు నేర్చుకుంటున్నానని త్వరలో కమ్మగా తెలుగులోనే మాట్లాడతానని అంటోంది. 'తెలుగులో నటించే ఇతర భాష నటీమణులంతా తెలుగు నేర్చుకుంటే తమ నటనకి న్యాయం చేయగలుగుతారు' అంటోంది పేరు మార్చుకున్న దీప.**



మీరే అందుకు శ్రీకారం చుట్టవచ్చునేమో'' అందామె.

అప్పుడు రూపను చూస్తే- తనూ ప్రియకులా 'రతీమన్మథ్' సర్వీసులో చేరడానికి తహతహలాడుతున్నట్లు తోచింది. కానీ నాకు నిద్ర ముంచుకొస్తూండటంతో అప్పటికింకేమీ అనకుండా, ''ఆలోచించాల్సిన విషయమే'' అనేసి ఊరుకున్నాను. తర్వాత వళ్ళు తెలియకుండా నిద్ర పట్టేసింది.

మర్నాడు రూప నన్ను కుదిపేస్తూ నిద్ర లేపేదాకా మెలకువ రాలేదు నాకు.

''ఏమిటీ?'' అన్నాను మత్తులోనే విసుగ్గా.

''ఈరోజు పేపరు చూసారా?'' రూప గొంతులో కలవరం.

''మరి నేనింకా నిద్రే లేవలేదుగా! చూస్తే కలలో చూసుండాలి''

నిజంగా అక్కడ జరిగినదంతా ఇంటర్నెట్లో వస్తే తెలిసినవాళ్ళెవరైనా చూస్తే ఇక నాకు ఆత్మహత్యే గతి'' రూప కంఠం రుద్ధమైంది. అంతలోనే ఆమె వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

ఏం చేయాలో కాసేపునాకూ తోచలేదు. ఎప్పటికీ ఆమె ఏడుపు ఆగకపోగా,

''వెర్రిదానా! కంగారుపడకు. నిన్నక్కడకు తీసుకెళ్ళింది నేను. అక్కడ నువ్వు పరపురుషుడితో ఏం లేవు. నాతోనే ఉన్నావు. 'ప్రేమ్‌నగర్' కోట్ల పెట్టుబడితో నడిచే అంతర్జాతీయ సంస్థ. ఇలాంటి చౌకబారు పనులకు దిగితే వాళ్ళ రెప్యుటేషన్ దెబ్బతింటుంది. ఈమధ్య దినపత్రికల్లో సెన్సేషన్ కోసమని ఏవో కల్పిత వార్తలు వేసి తర్వాత సారీ చెబుతున్నారు. ఈ వెబ్‌సైట్ వార్త కూడా అలాంటిదేనని నా నమ్మకం. ఇప్పుడే ఆహోటలు వాళ్ళకు ఫోన్ చేస్తానుండు'' అంటూ సెల్ తీసాను. ఐతే మనసులో నాకు బెరుకుగానే ఉంది. ఈవార్త నిజమైతే ఏం చేయాలీ అన్నది తోచకుండానూ ఉంది.

ఆ హోటలు కెన్ని కాల్సు వెడుతున్నాయో ఏమో కానీ- చాలాసేపు ఆ నంబరు ఎంగేజ్ వచ్చింది. లైన్ దొరకగానే ఫోన్ తీసిన ఝాకి నేనెవరో చెప్పి పేపర్లో వచ్చిన వార్తను ప్రస్తావించి- చెడామడా తిట్టేసాను.

''సార్! మీక్కోపం రావడం సహజమే కానీ న్యాయం కాదు'' అన్నాడు ఝా.

''సహజమని మళ్ళీ న్యాయం కాదంటావేమిటి?'' కసిరాను.

''నేను చెప్పేది వినండి సార్'' ప్రాధేయపూర్వకంగా అన్నాడతడు.

అతడు చెప్పింది విన్నాక నా మనస్సు కాస్త తేలికపడింది. లవ్‌సిటీ గ్రూపుకున్న రెప్యుటేషన్ ఉపయోగించుకునేందు ఢిల్లీలోనే ఓ డూప్లికేట్ లవ్‌సిటీ గ్రూప్ మొదలయిందిట. లీగల్ ప్రోబ్లమ్సు రాకుండా వాళ్ళు స్పెల్లింగులో లవ్‌లో వి కి బదులు డబ్లుయూ, సిటీలో సి కి బదులు యెస్ వాడారు. అలాగే వాళ్ళ హోటలు 'ప్రేమ్‌నగర్'. అందులో సెక్షన్ 'రతిమన్మథ్'. పేపర్లో వచ్చిన వార్త దాని గురించిట. రేపే విషయమై లవ్‌సిటీ ఇచ్చే క్లారిఫికేషన్ కూడా పేపర్లో వస్తుందిట.

మేము పేపర్లో వార్తను శ్రద్ధగా చూసి ఝా చెప్పింది నిజమేనని గ్రహించాం. అప్పుడు రూప సంతోషం పట్టలేక నన్ను బలంగా కౌగలించేసుకుంది. కానీ అంతలోనే ఏదో అనుమానం రాగా,

''మరి వాళ్ళు ఏదో వెబ్‌సైట్ గురించి రాసారు?'' అంది.

''దాందేముందీ- పద చూద్దాం'' అంటూ ఆమెను కంప్యూటర్ దగ్గరికి తీసుకెళ్ళాను. పేపర్లో ఇచ్చిన వెబ్‌సైటు సులభంగానే దొరికింది.

''అచ్చంగా భారతనారి అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్తకు చేసే ఏకాంత సేవలను మీ కళ్ళముందుంచే అరుదైన వెబ్‌సైట్ మాది. ప్రస్తుతానికిది ఫ్రీ సైట్. త్వరలో పే సైట్ కాబోతోంది. త్వరపడండి. ఇక్కడ క్లిక్ చేయండి'' అంటూ సందేశం. అక్కడ క్లిక్ చేస్తే ''గత మూడు సంవత్సరాలుగా మేమెన్నిక చేసిన భారతనారులు వీరు'' అంటూ కొన్ని ఫోటోలు వచ్చాయి. ఏ ఫోటో మీద క్లిక్ చేస్తే ఆ వనిత శృంగారవిన్యాసాలు చూడొచ్చు.

రూపహడావుడిగా ఫోటోలన్నీ చూసింది. వాటిలో తన ఫోటో లేదని గ్రహించాక ఆమె మనసు తేలికపడినట్లుంది. చప్పున ఒక ఫోటో మీద క్లిక్ చేసింది.

ఓ హోటలు గదిలో భార్యాభర్తలు. తమనెవరూ చూడ్డం లేదన్న నమ్మకంతో విశృంఖలంగా..

రూప్ ఆ సీన్ కట్ చేసి వెనక్కొచ్చి మరో ఫోటో మీద క్లిక్ చేసింది.

''ఏమిటి నువ్వు చేస్తున్న పని?'' మందలించాను.

ఆమె నా వంక అదోలా చూసింది. ఇలాంటి చిత్రాలు చూడ్డం మనకిది మొదటిసారి కాదు కదా అంటున్నాయామె కళ్ళు.

''చూడు. మనం చూసిన నీలిచిత్రాలు ప్రొఫెషనల్ నీలితారలవి. వారి విన్యాసాలు ఇతరుల కోసం. దంపతులు వాటిని చూడ్డం తప్పు కాదు. కానీ ఇవి పుణ్యదంపతులవి. వారి విన్యాసాలు కేవలం తమకోసం. వారి స్థానంలో మననూహించుకో, కొద్ది క్షణాలక్రితం నువ్వెంత ఇబ్బందిపడ్డావో గుర్తు చేసుకో'' అన్నాను.

''కంప్యూటర్ షట్ డౌన్ చేయండి'' అంది రూప వెంటనే. నేనాపని చేయగానే ఆమె నా చేయి పట్టుకుని మృదువుగా నొక్కి- ''నేను మీకు చెప్పాల్సింది మీరు నాకు చెప్పారు. నా చాపల్యానికి సిగ్గుపడుతున్నాను. మిమ్మల్ని భర్తగా పొందినందుకు గర్వపడుతున్నాను'' అంది.

ఆమె మదిలో నాపట్ల పొంగిపొరలుతున్న అభిమానం స్పర్శలో చేరిందేమో- అదో అద్భుతానుభూతి నాకు. అప్పుడు నాకు అర్థమైంది- సచ్ఛీలత భర్తలకిచ్చే ప్రతిఫలమేమిటో!

''థాంక్స్'' అన్నాను కానీ నాలో ఏదో కలవరం.

''ఈరోజు నేను మరో గుణపాఠం నేర్చుకున్నానండీ! మన మధ్య పొరపొచ్చాలుంటే ఇంట్లోనే తేల్చుకుందాం. ఇంకెప్పుడూ హోటళ్ళకెళ్ళి రిస్కు తీసుకోవద్దు. అది లవ్‌సిటీ గ్రూపుదైనా సరే'' అంది రూప.

మామూలుగా అయితే ఒప్పేసుకునేవాణ్ణేమో. కానీ అప్పటి నా పరిస్థితి వేరు. ''అలాగనకు. పొల్యూషన్ పెరిగిందని గాలి పీల్చడం మానేస్తామా?'' అన్నాను.

★ ★ ★

ఆఫీసుకు వెళ్ళగానే ఢిల్లీలో ఝాకి ఫోన్ చేసి, ''మీ 'రతీమన్మథ్' ఆధునిక దంపతులకు గొప్ప వరం. ఐ కంగ్రాట్యులేట్ యూ. ఐతే ఓ చిన్న క్వెరీ. మీరు భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, అపార్థాలు తొలగిపోవడానికి చేసిన ఏర్పాట్లు అద్భుతం. ఒకవేళ భర్త పరాయిస్త్రీతో కలవడం భార్య కళ్ళారా చూసిందనుకోండి. అందువల్ల కలిగే అనర్థాలకు కూడా మీ 'రతీమన్మథ్'లో విరుగుడేమైనా ఉందా?'' అన్నాను.

''థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్ బట్ సారీ ఫర్ యువర్ క్వెరీ సర్! అవర్ లవ్‌సిటీ ఈజ్ ఫర్ ఆనెస్ట్ కపుల్ ఓన్లీ'' అన్నాడు ఝా.

సెల్ ఆఫ్ చేసి ఆలోచనలో పడ్డాను. ఉదయం నేను, రూప చూసిన ఆ వెబ్‌సైట్లో రాణి ఫోటో కూడా ఉంది. రూప చూసిన విన్యాసాల హోటల్ గదినీ నేను గుర్తుపట్టాను. ఈరోజుకి రూపను రాణి ఫోటోమీద క్లిక్ చేయకుండా ఆపగలిగాను. క్లిక్ చేస్తే ఆమెతో పాటు ఎవరుంటారు? ఈరోజుకి నేను కాక మరొకరున్నా రాణితో జరిగే విన్యాసాలకు ఇంటర్నెట్ యోగముందని తెలిసాక నేను ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించాల్సిందేగా!

ఆ విన్యాసాలు చూడొద్దన్నందుకే నాకామె స్పర్శ ఇచ్చిన అనుభూతి అపూర్వం. మరి ఆ విన్యాసాలు నావే ఐతే ఆమె నన్ను తాకకుండానే చూపులతో కాల్చి భస్మం చేయదూ?

నేనిప్పుడేం చేయాలి? ఎవరు నాకు సాయపడగలరు?

''సారీ ఫర్ యువర్ క్వెరీ సర్! అవర్ లవ్‌సిటీ ఈజ్ ఫర్ ఆనెస్ట్ కపుల్ ఓన్లీ'' అన్న ఝా మాటలు చెవుల్లో ప్రతిధ్వనించగా- ''ఇకమీదట ఆనెస్టీతోనే రూప మనసు గెలిచే ప్రయత్నం చేస్తాను. గతం నన్ను వెంటాడరాదని ఆ దేవుణ్ణి ప్రార్థించుకుంటాను'' అనుకున్నాను.

ఆ తర్వాత కూడా నేనెప్పుడూ రాణి ఫోటో ఉన్న ఆ వెబ్‌సైట్ చూడలేదు. మాకు మరోసారి 'రతీమన్మథ్'ను దర్శించాల్సిన అవసరమూ రాలేదు.

☆

## పాపులారిటీ

**తారలు తాము నటించే చిత్రాలు మంచి హిట్ కొట్టాలనుకుంటారు. అందాలభామ ప్రియాంకాచోప్రా కూడా తాను నటించే చిత్రాల గురించి ఇలాంటి అభిప్రాయంలోనే ఉంటుందిట. ఈమధ్యే 24ఏట ప్రవేశించిన ప్రియాంకాచోప్రా పుట్టినరోజు కూడా వెరైటీగా జరిగింది. నిర్మాత, దర్శకులు ఈమె పుట్టినరోజుని గుర్తుచేస్తూ ఇరవైనాలుగు క్యాండిల్స్ తెచ్చి వెలిగించి పెద్ద కేక్‌ని ఆమె చేత కట్ చేయించారు. భారీగా జరిగిన తన పుట్టినరోజు వేడుకని చూసిన ఈ భామ తన పాపులారిటీ పెరిగిందని భావిస్తోంది.**

